నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12



# కేసీఆర్ సారే భరోసా..

గుండాల మండలం పెద్దపడిశాలలో ప్రచారంలో మహిళతో ఆప్యాయంగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

## బీఆర్ఎస్ అధినేత నేతృత్వంలో హ్యాట్రిక్ విజయం పక్కా

ఇంటర్వ్యూ Interview

రేపు ఆలేరులో ప్రజా ఆశీర్వాద సభ

40ఎకరాల్లో సభ నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు

మహిళలతో ఇంటింటికీ వెళ్లి.. బొట్టు పెట్టి ఆహ్వానం

మండలాలు, గ్రామాలవారీగా ఇన్‌చార్జిల నియామకం

స్వచ్ఛందంగా తరలొచ్చేందుకు జనం సిద్ధమైతుండ్రు

50వేల మందికి పైగా హాజరవుతారని అంచనా

ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

ఆలేరు ఆడబిడ్డను మరోసారి ఆశీర్వదించండి

నమస్తే తెలంగాణతో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

8లో..

'సీఎం కేసీఆరే మా భరోసా. ఆయనపైనే మాకు విశ్వాసం. ప్రజలకు గులాబీ దళపతే శ్రీరామరక్ష. కేసీఆర్ సార్ సారథ్యంలో హ్యాట్రిక్ విజయం పక్కా. ఆదివారం ఆలేరులో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేశాం. 50వేల మందికి పైగా జనం స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నరు. ప్రజలే మా బలం, బలగం. ఆలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం. ఆలేరు ఆడబిడ్డను నేనే..మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధికి తోడ్పాటును అందించండి' అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలు పంచుకున్నారు.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)



భూదాన్‌పోచంపల్లిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి

## మరోసారి సీఎం కేసీఆర్ పాలనకు పట్టం కట్టండి

తెలంగాణ రాష్ట్రంలోనే 24 గంటల కరెంట్, పుష్కలంగా సాగు, తాగునీరు

కాంగ్రెస్, బీజేపీని నమ్మితే ఆగమే..

బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లిలో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం

3లో..

# కాంగ్రెస్‌పై కర్షకుల కన్నెర్ర

రైతుబంధు సాయం నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రెండోరోజూ రోడ్డెక్కి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్తామని శపథంబూనారు.

రైతు బంధు ఆపేయాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంపై మండిపాటు

రెండోరోజూ ఆందోళనలు చేసిన అన్నదాతలు, బీఆర్ఎస్ శ్రేణులు

కాంగ్రెస్ దిష్టిబొమ్మల దహనం

లోపలి పేజీల్లో..



భువనగిరి మండలం తాజ్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహిస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

2లో..

# సైదాపురం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

బీఆర్ఎస్ ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శుక్రవారం యాదగిరి గుట్ట మండలం సైదాపురంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. అంతకు ముందు యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, విపక్షాల కుట్రలను ప్రజలకు వివరించారు. అనంతరం గుండాల మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు.

యాదగిరిగుట్ట/గుండాల, అక్టోబర్27 :

# భువనగిరి బీసీలకు కాంగ్రెస్ హ్యాండ్

## కుంభం అనిల్ కుమార్‌రెడ్డికే టికెట్ ఖరారు

టికెట్ ఆశించిన రామాంజనేయులు గౌడ్, శివరాజు గౌడ్

హస్తం పార్టీ తీరుపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

ఎన్నికల్లో సహకరించబోమని కుండబద్దలు

6లో..

కాంగ్రెస్ పార్టీలో భువనగిరి బీసీలకు మొండి చెయ్యే మిగిలింది. నియోజకవర్గ నేతలకు పరాభవం ఎదురైంది. మొదటి నుంచి టికెట్ ఆశించిన బీసీ నాయకులకు కాంగ్రెస్ అధిష్టానం హ్యాండ్ ఇచ్చింది. బీసీలకు కాకుండా ఓసీకి టికెట్ ఖరారు చేసింది. డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అభ్యర్థిత్వం ఫైనల్ చేసింది. దాంతో బీసీ నేతలు కాంగ్రెస్ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో సహకరించేది లేదని కుండబద్దలు కొడుతున్నారు. తమ భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేస్తున్నారు.

– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)